# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 233 | వరంగల్ | శుక్రవారం, 12 జూన్ 2026 | పేజీలు : 02





# ప్రధాని నరేంద్ర మోడీని కలిసిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

**పాలకుర్తి వాణి, న్యూఢిల్లీ :**

తెలంగాణ రాష్ట్రానికి కీలకమైన పలు మౌలిక వసతుల ప్రాజెక్టులపై కేంద్రం సహకారం అందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని కోరారు. సాగు, తాగునీటి అవసరాల దృష్ట్యా గోదావరి జలాలను సమర్థంగా వినియోగించుకునేలా మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలకు కేంద్రం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణ భాగం నిర్మాణం కూడా తెలంగాణ రాష్ట్రానికి అంతే కీలకమని ముఖ్యమంత్రి వివరించారు. చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు దక్షిణ కారిడార్ నిర్మాణం పూర్తయితే హైదరాబాద్ చుట్టూ రవాణా వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని తెలిపారు. “హైదరాబాద్ - అమరావతి - బందర్ పోర్ట్ ఎక్స్‌ప్రెస్‌వేకు కేంద్రం అనుమతి ఇవ్వాలి. హైదరాబాద్ నుంచి అమరావతి మీదుగా



బందర్ పోర్టును కలిపే 12 లేన్ల ఎక్స్‌ప్రెస్‌వే తెలంగాణకు వ్యూహాత్మకంగా ఉపయోగపడుతుంది. వరంగల్ ఎయిర్‌పోర్ట్ పనులను ప్రారంభించాలన్న అంశాన్ని కూడా ముఖ్యమంత్రి ప్రధానంగా ప్రస్తావించారు. “వరంగల్ విమానాశ్రయానికి అవసరమైన భూసేకరణ ఇప్పటికే పూర్తిచేసి ఎయిర్ పోర్ట్ అథారిటీకి అప్పగించాం. వరంగల్ ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ పారిశ్రామిక, విద్యా, పర్యాటక రంగాలకు మరింత ప్రయోజనం చేకూరుతుంది” అని చెప్పారు.






## 16న వ్యవసాయ కార్మిక సంఘం 3వ జిల్లా మహాసభ

- **వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమసత్యం**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మూడవ జిల్లా మహాసభ ఈ నెల 16న లింగాల గణపురం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఈ మహాసభను వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమసత్యంకోరారు.గురువారం పాలకుర్తి మండలం లోని బొమ్మర గ్రామంలో ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రాంతాన్ని సందర్శించి పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాలకుర్తి మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం నిర్వహించారు, ఈ సమావేశానికి అధ్యక్షులు కాకర్ల బాబు అధ్యక్షత వహించగా. మహాసభల కరపత్రాలు ఆవిష్కరించార. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల సోమన్న, మాసంపల్లి నాగయ్య, కాకర్ల పద్మ, కౌడగాని మల్లేష్, చెరుపెల్లి కొమురయ్య, కడారి పెద్ద యాకయ్య, ఏనుగ తల నాగమ్మ, ఏ కమలమ్మ, ఒగ్గుల లక్ష్మణ్, దండ బోయిన కొమురయ్య, గాదరి రాములు, లక్కు మల్లయ్య, శాస్త్రవేణి సోమయ్య, పేరపు యాదగిరి, అలాకుంట్ల సోమయ్య, దేవసాని వినోద, దొడ్డ లక్ష్మి, ఉపేంద్ర,తదితరులు పాల్గొన్నారు.




పాలకుర్తి వాణి | 2 | epaper.palakurthivani.com

మన పల్లె.. మన ముచ్చట్లు | శుక్రవారం, 12 జూన్ 2026

# ఘనపూర్ ఏఏఓగా యాఖుబ్ పాషా



**పాలకుర్తి వాణి, స్టేషన్ ఘనపూర్** : వరంగల్ ఎంఆర్టీ/కన్సెక్షన్ విభాగంలో జూనియర్ అకౌంట్స్ అధికారిగా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై స్టేషన్ ఘనపూర్ ఈఆర్ఓ కార్యాలయంలో అసిస్టెంట్ అకౌంట్స్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా యాఖుబ్ పాషాను ఐఎన్టీయుసీ 327యూనియన్ తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్ ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు ఘణంగా సన్మానించి, స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఈకార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్టేట్ సెక్రటరీ జనరల్ శ్రీధర్ మాట్లాడుతూ పదోన్నతిపై ఘనపూర్ ఏఏగా చేరిన యాఖుబ్ పాషా నీతి,నిజాయితీకి మారుపేరుగా, క్రమశిక్షణతో ఉంటూ సహచర ఉద్యోగులకు ఆదర్శంగా మంచి పేరు సంపాదించాడని అన్నారు.ఈ కార్యక్రమంలో జనగాం ఏఏఓ రవీందర్, ఐఎన్టీయుసీ327 రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రసిడెంట్ నీలం ఐలేష్,ఎన్పిడిసీఎల్ కంపెనీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి,హన్మకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సదయ్య, ఓదెలు, వరంగల్ కార్యదర్శి బుచ్చయ్య, ఘనపూర్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు వడ్డేపల్లి యాదగిరి, బోసాని రాజ్ కుమార్, వర్కింగ్ ప్రసిడెంట్ డ్యాగల సాంబరాజు, సీనియర్ నాయకులు నర్సింహా రెడ్డి, వీరస్వామి, జనార్ధన్,దేవరాజు, మహిళా నాయకురాలు లక్ష్మీ , టీఈఈఎంఎం అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మోహమ్మద్ జావీద్, ఫయాజ్, ముంతాజ్ హుస్సేన్, రహీం, శ్రీనివాస్, వెంకటేష్, లక్ష్మణ్, సరిత, రమ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు స్క్రైబ్‌పై ఎంపీ చామల ఫిర్యాదు

**పాలకుర్తి వాణి :** మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో మీనాక్షీనటరాజన్ నామినేషన్ తిరస్కరణ తెలంగాణ రాజకీయాల్లో సంచలనంగా మారింది. నామినేషన్ తిరస్కరణ వెనుక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కుట్రకోణం దాగి ఉన్నదంటూ సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారంటూ బుధవారం సీసీఎస్ పోలీసులకు భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. 'తెలుగు స్క్రైబ్' యూట్యూబ్ చానల్ మీద సైబర్‌క్రైమ్‌లో ఫిర్యాదు చేసిన ఎంపీ చామల.. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి ఎఫ్ఐఆర్ నమోదుచేయాలని పోలీసులను కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి రాజకీయ ప్రతిష్ట, వ్యక్తిత్వాన్ని దెబ్బతీసే విధంగా తెలుగు స్క్రైబ్ వ్యవహరించిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే, ఈ అంశంపై పలు మీడియాసంస్థలు కాంగ్రెస్ నుంచే బీజేపీకి లీకులు వెళ్లాయని వార్తలు రాశాయి. అంతేకాకుండా, కాంగ్రెస్ నుంచే తమకు ఆమెపై ఉన్న కేసుల సమాచారం వచ్చిందని మధ్యప్రదేశ్ మంత్రి కైలాష్, బీజేపీ నేత బీఎల్ సంతోష్ వంటి నేతలు బహిరంగంగా విమర్శిస్తున్నారు.




# రైతుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

## ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి

**పాలకుర్తి వాణి, ములుగు :** ములుగు జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గోవిందరావుపేటలోని పీఎస్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి కిసాన్ మేళా- సాంకేతిక సదస్సు రైతుల విశేష స్పందన మధ్య విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) తో పాటు తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ శ్రీ జంగా రాఘవ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన జంగా రాఘవ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని పనిచేస్తోందని పేర్కొన్నారు. రైతు ఆర్థికంగా బలోపేతం కావాలంటే సాంప్రదాయ పంటలతో పాటు స్థిరమైన ఆదాయాన్ని అందించే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు తెలంగాణ రైతులకు వరంగా మారుతోందని ఆయన తెలిపారు.తక్కువ విస్తీర్ణంలో అధిక ఆదాయం పొందే అవకాశాన్ని ఆయిల్ పామ్ కల్పిస్తోందని, ప్రభుత్వం రైతులకు మొక్కల సరఫరా,సాంకేతిక సలహాలు,ప్రోత్సాహకాలు మరియు మార్కెటింగ్ సదుపాయాలను అందిస్తోందని వివరించారు. రైతులు పండించిన పంటకు మార్కెట్‌పై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,ఆయిల్ పామ్ పండ్ల కొనుగోలుకు ప్రభుత్వం ఆధ్వర్యంలో పూర్తి వ్యవస్థ పనిచేస్తోందని తెలిపారు. రైతులు ప్రభుత్వ పథకాలు, శాస్త్రవేత్తల సూచనలను సద్వినియోగం చేసుకుని వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, శాస్త్రవేత్తలు,మహిళా రైతులు,వివిధ మండలాల రైతులు పాల్గొన్నారు.

WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341